నేటి దినపత్రిక
సూర్య
కర్నూలు | నంద్యాల
గురువారం | 15 ఫిబ్రవరి 2024 | పేజీలు 8

సీఎం పర్యటన ఏర్పాట్లను

# పర్యవేక్షించిన కలెక్టర్, ఎస్పీ



పర్యటను ఏర్పాట్లును పరిశీలిస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నేడు కర్నూలు రాక సందర్భంగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జి.సృజన అధికారులను ఆదేశించారు. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి మనువడు పవన్‌కళ్యాణ్‌రెడ్డి వివాహం కర్నూలు–కోడుమూరు మార్గంలో ఉన్న కింగ్ ప్యాలెస్ గ్రాండ్ కన్వెన్షన్‌లో జరుగనున్న సందర్భంగా వివాహానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ హాజరుకానున్న నేపథ్యంలో బుధవారం ఎస్పీ జి.కృష్ణకాంత్‌లో కలిసి కలెక్టర్ హెలిప్యాడ్, కింగ్ ప్యాలెస్ గ్రాండ్ కన్వెన్షన్‌లో ఏర్పాట్లను పర్యవేక్షించారు. భద్రతపరంగా తీసుకోవాల్సిన చర్యలపై ఎస్పీ కృష్ణకాంత్, సీఎం సెక్యూరిటీ అధికారి రాజారెడ్డితో కలెక్టర్ మిగతా 2లో

నేడు సీఎం

# జిల్లాకు రాక



**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గురువారం కర్నూలుకు రానున్నారు. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి మనువడి వివాహానికి హాజరుకానున్నారు. దీంతో అధికార యంత్రాంగం సీఎం పర్యటనకు ఏర్పాట్లు పూర్తి చేశారు.

**సీఎం పర్యటన ఇలా:**

ఉదయం 8.30గంటలకు సీఎం ఇంటి నుంచి బయలుదేరి గన్నవరం ఎయిర్‌పోర్టుకు 8.50గంటలకు చేరుకుంటారు. ఉదయం 10.00గంటలకు అక్కడి నుంచి బయలుదేరి 10.50గంటలకు కర్నూలు జిల్లా ఓర్వకల్లు ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. 11.00గంటలకు ఎయిర్‌పోర్టులోని హెలికాప్టర్ నుంచి కర్నూలులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులను కలుసుకుంటారు. అనంతరం బళ్లారి రోడ్డు కింగ్ ప్యాలెస్ కన్వెన్షన్ హాల్‌కు చేరుకుంటారు. వివాహ వేడుకల్లో పాల్గొని తిరిగి 11.50గంటలకు హెలిప్యాడ్ వద్దకు చేరుకొని ఎయిర్‌పోర్టుకు వెళ్తారు. మధ్యాహ్నం 12.00గంటలకు తిరిగి గన్నవరంకు బయలుదేరి వెళ్తారు.

# వైభవంగా వసంత పంచమి వేడుకలు



ఆకట్టుకున్న విద్యార్థిని నృత్య ప్రదర్శన

ప్రత్యేక అలంకారంలో సరస్వతి అమ్మవారు

◆ శ్రీశైలం దేవస్థానం నుంచి పట్టు వస్త్రాలు సమర్పణ

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** చదువుల తల్లి సరస్వతీదేవి పుట్టిన రోజైన వసంత పంచమి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ప్రముఖ పుణ్యక్షేత్రం కొలనుభారతిలో కొలువుదీరిన సరస్వతి అమ్మవారికి మాఘశుద్ధ పంచమి వసంత పంచమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి చిన్నారులకు అమ్మవారి సన్నిధిలో బీజాక్షరాలు దిద్దించారు. ముందుగా ఆలయంలో కొలువుదీరిన సరస్వతి అమ్మవారికి సప్తనదీ జలాలచే అభిషేకించారు. కుంకుమార్చన, పుష్పార్చన వివిధ పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం శ్రీశైలం దేవస్థానం నుంచి పట్టు వస్త్రాలను దేవస్థానం సూపరిండెంట్ స్వాములు, పురోహితులు తీసుకొని వచ్చారు. దేవస్థానం ఇఓ మోహన్, పాలక మండలి చైర్మెన్ వెంకట నాయుడు, సర్పంచ్ చంద్రశేఖర్, ఎంపిపి కుసుమలత, దేవస్థానం అధికారులు పట్టు వస్త్రాలను తీసుకొని వచ్చి సరస్వతి అమ్మవారికి సమర్పించారు. అనంతరం ప్రత్యేక అలంకరణలతో సరస్వతి అమ్మవారిని అలంకరించారు. ఆలయ ప్రాంగణంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి ముందు చిన్నారులను కూర్చొపెట్టి బియ్యంలో బీజాక్షరాలను దిద్దించి అక్షరాభ్యాస క్రతువును పూర్తి చేశారు. అధిక సంఖ్యలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాలు భక్తులు చేయించారు. మొత్తం 700లకు పైగా మిగతా 2లో



పట్టు వస్త్రాలు తీసుకెళ్తున్న పాలక మండలి సభ్యులు

మార్లమడికి రోడ్డుకు వేర్వేరుగా

# భూమి పూజను చేసిన మంత్రి జయరాం, ఇన్‌ఛార్జీ విరుపాక్షి

- వైసీపీలో భగ్గుమన్న వర్గ పోరు... గందరగోళంలో నాయకులు, కార్యకర్తలు
- రాజకీయంలో దూకుడు కాదు సహనం, ఓర్పు ఉండాలి : మంత్రి జయరాం
- చర్చనీయాంశనీయం... వేడేక్కిన రాజకీయం... నాయకుల్లో టెన్షన్

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** హొళగుంద మండలం మార్లమడికి ప్రధాన కర్ణాటక రోడ్డు నిర్మాణానికి బుధవారం రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి గుమ్మనూరు జయరాం, వైసీపీ ఆలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ బి.విరుపాక్షి వేర్వేరుగా హాజరై భూమి పూజను చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మిగతా 2లో



రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న మంత్రి జయరాం

తాగునీటి కోసం

## ప్రజల ఇక్కట్లు

వార్త 5లో

వైకాపాకు

## గట్టి షాక్

వార్త 5లో

పట్టుదల, కృషి ఉంటే

## దేనినైనా సాధించవచ్చు

వార్త 8లో

దామోదరం రాష్ట్రానికి చేసిన సేవలు

# ఆదర్శనీయం

- కర్నూలు జిల్లా కలెక్టర్ జి.సృజన

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** దామోదరం సంజీవయ్య రాష్ట్రానికి చేసిన సేవలు ఎంతో ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ జి.సృజన పేర్కొన్నారు. దామోదరం సంజీవయ్య 103వ జయంతిని పురస్కరించుకొని బుధవారం నగరంలోని నంద్యాల చెక్‌పోస్టు వద్ద ఉన్న దామోదరం సంజీవయ్య విగ్రహానికి జిల్లా కలెక్టర్ జి.సృజన, నగర మేయర్ బి.వై.రామయ్య, మిగతా 2లో



నివాళులర్పిస్తున్న దృశ్యం

సూర్య



సీఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన

# కలెక్టర్, ఎస్పీ

(మొదటిపేజీ తరువాయి)

చర్చించారు. ఎలాంటి పొరపాట్లు జరుగకుండా ప్రోటోకాల్ ప్రకారం చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ భార్గవతేజ, కర్నూలు ఆర్డీవో శేషిరెడ్డిని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నాగరాజు, ఏఆర్ అడిషనల్ఎస్పీ నాగరాజు, రోడ్లు భవనాల శాఖ ఎస్ఈ నాగరాజు, ట్రాన్స్‌కో ఏఈ ఉమాపతి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

దామోదరం రాష్ట్రానికి చేసిన సేవలు

# ఆదర్శనీయం

(మొదటిపేజీ తరువాయి)

జిల్లా అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు పూలమాలేలసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.సృజన మాట్లాడుతూ సమాజానికి ఆశాజ్యోతి, స్ఫూర్తిదాత అయిన దామోదరం సంజీవయ్య కర్నూలు జిల్లా పెద్దపాడు గ్రామంలో 1921వ సంవ్సతరం ఫిబ్రవరి 14న జన్మించారన్నారు. నిరుపేద, దళిత కుటుంబంలో జన్మించిన దామోదరం సంజీవయ్య నిరాడంబరత, నిజాయితీ నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. 1960వ సంవత్సరంలో జనవరి 10న ఆంధ్ర రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రిగా దామోదరం సంజీవయ్య ఎన్నికయ్యారు. ప్రభుత్వ హయాంలో వివిధ హోదాలలో కేంద్ర మంత్రిగా, రాష్ట్ర మంత్రిగా ఆయన విశిష్ట సేవలను అందించారన్నారు. నగర మేయర్ బి.వై.రామయ్య మాట్లాడుతూ నీతి, నిజాయితీ విలువలతో కూడిన మహోన్నత వ్యక్తి దామోదరం సంజీవయ్య అన్నారు. అనంతరం 103కేజీల కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీవో హిమప్రభాకర్‌రాజు, సాంఘిక సంక్షేమ శాఖ జేడీ రంగలక్ష్మిదేవి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసకుమార్, దళిత నాయకులు సిహెచ్.మద్దయ్య, సోమసుందరం, వేల్పుల జ్యోతి, సోగరాజు మునయ్య, వివిధ దళిత సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సరస్వతి ఉన్నత పాఠశాలలో

## వైభవంగా వసంత పంచమి వేడుకలు



**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** బేతంచెర్ల పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో సరస్వతీ మాత పుట్టినరోజు సందర్భంగా వసంత పంచమి వేడుకలు బుధవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం గణపతి స్తోత్రము, హోమము మొదలగు విశేషమైన పూజలు తిరుమల తిరుపతి దేవస్థానం నుండి వచ్చిన వేద పండితులచే నిర్వహించారు. ఈ హోమంను నలుగురు దంపతులు విశేష పూజలు మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు పాఠశాల కమిటీ సభ్యులైన గుండా గోపాల్, మద్దిలేటి స్వామి, బి.లక్ష్మినారాయణ, ప్రధాన ఆచార్యులు టి. బాల వెంకటరమణ మరియు ఆచార బృందం పాల్గొన్నారు. హోమం అనంతరం అక్షరాభ్యాస కార్యక్రమంలో 75 మంది విద్యార్థులు పాల్గొన్నారని వారు తెలిపారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.అదేవిధంగా పట్టణ మరియు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో వసంత పంచమి వేడుకలు వైభవంగా నిర్వహించారు.

# నూతన ఎస్.ఐగా కృష్ణమూర్తి బాధ్యతలు



**మంత్రాలయంరూరల్, మేజర్‌న్యూస్ :** మంత్రాలయం మండల పరిధిలోని మాధవరం పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్.ఐగా కృష్ణమూర్తి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటిదాక మాధవరంలో విధులు నిర్వహించిన కిరణ్ బాబు ఆవుకుకు బదిలీపై వెళ్ళారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శాంతిభద్రతల పరీరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. ఏలాంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# వైభవంగా వసంత పంచమి వేడుకలు



అక్షరాభాస్య కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు



క్యూలైన్‌లలో వేచి ఉన్న భక్తులు

(మొదటిపేజీ తరువాయి)

చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోయింది. ఆలయంలోని సప్త శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. క్షేత్రానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పిస్తే

# ఆలూరు బరిలో నాగరాజుయాదవ్

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిళక్క అవకాశం కల్పిస్తే ఆలూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పోటీ చేయడానికి మండలంలోని పెద్ద హుతురు గ్రామానికి చెందిన నాగరాజు యాదవ్ సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో దరఖాస్తు ఫారాన్ని సంభదిత నాయకులకు అందచేసినట్లు తెలిపారు. 10 వేలు ధరావతు చెల్లించి దరఖాస్తు చేశానని గతంలో ఆలూరు ఇంఛార్జ్ గా పనిచేశానని అంతకుముందు లోక్ సత్తా పార్టీ తరుపున పోటీ చేసి అత్యధిక ఓట్లు సాదించానని అన్నారు.యువకులు రాజకీయాల్లోకి రావాలని రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపుతో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆదేశిస్తే పోటీకి సిద్ధం అని అన్నారు.ఆలూరు నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి అనుకూలంగా ఉంటూ అందుబాటులో ఉన్న వ్యక్తిని అని నన్ను గెలిపిస్తే ఆలూరును అమెరికా చేస్తానని అన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖర్గే,సోనియా, రాహుల్, పిసిసి అధ్యక్షురాలు షర్మిలక్క,రఘువీరారెడ్డి, రేవంత్ రెడ్డిల ఆశీస్సులతో విజయం సాధిస్తానని అన్నారు.ఎన్నికల ప్రచారానికి తెలంగాణ సీఎం ను ఆలూరుకు రమ్మని ఇది వరకే కోరడం అయ్యిందని



ఆలూరు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటికీ దరఖాస్తు అందచేస్తున్న నాగరాజుయాదవ్

వైసీపీ,టీడీపీ అభ్యర్థులకు ధీటైన అభ్యర్థి అయిన తనకు అవకాశం కల్పించాలని కోరారు.

# ఆధార్‌పై డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లాలోని అన్ని గ్రామాల సచివాలయంలో పనిచేస్తున్న 114 మంది డిజిటల్ అసిస్టెంట్లకు ఆదార్ కార్డు సవరణలపై ఒకరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. బుధవారం కర్నూలు జిల్లా పరిషత్ సమావేశ భవనంలో ఆధార్ కార్డు యూఐడిఐ స్టేట్ అసిస్టెంట్ మేనేజర్ జావేదు డిజిటల్ అసిస్టెంట్లకు ఆధార్ కార్డు అప్డేట్ సవరణలపై అవగాహన కల్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ కార్యక్రమానికి, గుర్తింపు కార్డుగా ఆధార్ను ప్రామాణికంగా మారింది. అందరికీ ఆధార్ సేవలు అవసరం అవుతుంది కావున, ప్రజలకు అందుబాటులో ఆధార్ సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రతి పనికి ఆధార్ కార్డు అవసరం కావడంతో ఆధార్ ప్రాముఖ్యతను వివరిస్తూ అందులో ప్రజలకు గ్రామ, వార్డు సచివాలయంలోనే ఆధార్ ఆధార్ కార్డు అందించే విధంగా డిజిటల్



అసిస్టెంట్లు నైపుణ్యత కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఆధార్ సెట్ అసిస్టెంట్ మేనేజర్ దామోదర్, స్టేట్ కోఆర్డినేటర్ కెవి విద్యాసాగర్, డిఎల్ డి ఓ బాలకృష్ణారెడ్డి, నాగేశ్వరరావు, జిల్లా లోని దాదాపు 100 మంది డిజిటల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

మార్లమడికి రోడ్డుకు వేర్వేరుగా భూమి పూజను చేసిన

# మంత్రి జయరాం, ఇన్‌ఛార్జీ విరుపాక్షి

(మొదటిపేజీ తరువాయి)

రోడ్డు నిర్మాణానికి ప్రత్యేకంగా రూ. 5.34 కోట్ల నిధులను మంజూరు చేశారు. హొళగుంద నుండి మార్లమడికి గ్రామానికి 5 కిలో మీటర్ల వరకు డబల్ బీటి రోడ్డును నిర్మాణానికి ఒకే పార్టీలో వేర్వేరుగా హాజరై భూమి పూజను చేయడంతో మండలంలో ఈ విషయంపై చర్చనీయాంశమైంది. ముందుగా ఇన్‌ఛార్జీ విరుపాక్షి తన వర్గీయులతో భారీ మోటార్ బైక్ ర్యాలీతో వచ్చి రోడ్డుకు భూమి పూజను చేసి వెళ్లారు. గంట తరువాత మంత్రి జయరాం, సోదరుడు నారాయణస్వామి తన వర్గీయులతో ర్యాలీగా వచ్చి రోడ్డుకు భూమి పూజను చేశారు. దీంతో నాయకులు, కార్యకర్తలలో గందరగోళం ఏర్పడింది. ఒకే పార్టీలో వేర్వేరుగా హాజరుకావడంతో ఇరువురి మధ్య వర్గపోరు భగ్గుమంది. ఇన్‌ఛార్జీ విరుపాక్షి వచ్చినప్పుడు ఆయన వెంట వెళ్ళిన నాయకులలో కొందరు మాత్రం మంత్రి జయరాం వచ్చినప్పుడు కూడా వెళ్ళడం జరిగింది. ఇదేమిటని ప్రశ్నిస్తే మనకు జగనన్న స్థాపించిన వైసీపీ పార్టీనే ముఖ్యమని చెప్పారు. ఒకే పార్టీలో నాయకుల, కార్యకర్తల హడావిడి చేయడంతో మండుతున్న ఎండలు లాగ రాజకీయం కూడా వేడెక్కింది. రోడ్డుకు భూమి పూజ కార్యక్రమానికి ఇరువురు ఒకేసారీగా ఎక్కడ హాజరవుతారో.. ఇరువురి మధ్య ఏమి జరుగుతుందో అంటు నాయకులు, కార్యకర్తల్లో కొంత వరకు టెన్షన్ ఏర్పడింది. అయితే ఇరువురు వేర్వేరుగా సమయం కేటాయించుకుని వచ్చి రోడ్డుకు భూమి పూజను చేసి ఎవరి దారినా వారు వెళ్ళడంతో నాయకులు, కార్యకర్తలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ సఫివుల్లా, శేషప్ప, ఈసా, సింగిల్‌విండో చైర్మెన్ మల్లికార్జున, దుర్గాప్రసాద్, గడిగే బసవరాజు, దొడ్డబసప్ప, పంపాపతి, నాగప్ప, ఎస్‌కే గిరి, ఎంపిటిసి




భూమి పూజకు హాజరైన ఇన్‌ఛార్జీ విరుపాక్షి

మల్లికార్జున, వెంకటరెడ్డి, వెంటకరామిరెడ్డి, వెంకటేశ్, చంద్ర, బీరప్ప, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం ప్రశాంతంగా జరిగేందుకు ఆలూరు సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ పెద్దయ్యనాయుడు, పోలీసు సిబ్బంది ప్రత్యేకంగా కృషి చేశారు.

**రాజకీయంలో దూకుడు కాదు సహనం, ఓర్పు ఉండాలి : మంత్రి జయరాం**

మార్లమడికి రోడ్డుకు భూమి పూజ చేసిన తరవాత రాష్ట కార్మిక శాఖా మంత్రి గుమ్మనూరు జయరాం విలేకరులతో మాట్లాడారు. రాజకీయంలో ఆత్యుత్సాహం.. దూకుడు ఉండకూడదని ఓర్పు.. సహనం ఉండాలన్నారు. 2009 నుండి రాజకీయంలో నేను అంచలంచలుగా ఎదిగానని అందరితో అన్నదమ్ములాగ ఉన్నాను అన్నారు. ప్రజలతో కలిసిమెలిసి ఉంటున్నానని ఎప్పటికైనా గుమ్మనూరు జయరాం పేరు చెరగదన్నారు. ఇంకా ఎన్నికలు మూడు నెలలు ఉన్నాయని ప్రజలతో మంచిగా మెలగాలని లేదంటే ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. జగనన్న చేసినా పథకాలే మళ్లీ వైసీపీని ప్రజలు గెలిపిస్తారని జగన్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు.

# మొన్న భార్య,నేడు భర్త ఆత్మహత్య



**క్రిష్ణగిరి,మేజర్‌న్యూస్ :** ఈ నెల 10 వ తేదిన భార్య ఆత్మహత్య చేసుకొనగా ,భర్త కూడా ఈ నెల 14న ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఇది..మండల పరిధిలోని రామక్రిషాణపురం గ్రామానికి చెందిన కమ్మ మానస అదనపు కట్నం కోసం వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకుంది.ఈ నెల 10 వ తేదిన ఆమె భర్త మాలపాటి గంగాధర్ మద్యం తాగి వచ్చి తన భార్యతో గొడవ పడ్డాడు.ఈ గొడవలో ఆమె పురుగుల మందు తాగిందని తెలుసుకొని ఆమె భర్త కూడా ఈ నెల 14 వ తేదిన పురుగుల మందు తాగినాడని పోలీసులు తెలిపారు.కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కొల్కోనలేక బుధవారం మృతి చెందినట్లు ఎస్సై ఎం.చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మద్యం సేవించి వాహనం నడిపిన యువకుడికి జైలుశిక్ష

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని శ్రీనివాససెంటర్ దగ్గర నంద్యాల ట్రాఫిక్ సీఐ ఇస్మాయిల్ వారి సిబ్బందిచే డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్ చేస్తుండగా ఒక వ్యక్తి మద్యం సేవించి రోడ్డుపైన వాహనాలు నడుపుతూ పట్టుబడగా ఆ వ్యక్తిని విచారించి స్వాధీనంలోకి తీసుకుని కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా నంద్యాల సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రామభూపాల్‌రెడ్డి 14 రోజులు జైలుశిక్ష విధించారు. పట్టుబడిన యువకుడు నడిగడ్డకు చెందిన వాడని సీఐ తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



మృతిచెందిన దేవరాజు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలో లొద్దిపల్లె గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందారు. లొద్దిపల్లె గ్రామానికి చెందిన పోతురాజు దేవరాజు(44) గ్రామానికి టీవీఎస్ ఎక్స్‌ఎల్‌పై వెళ్తుండగా అదే గ్రామానికి చెందిన సతీష్ మోటార్‌బైక్‌పై వేగంగా వచ్చి ఢీకొట్టాడు. దీంతో దేవరాజుకు రక్తగాయాలు కావడంతో కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. మృతుని తండ్రి కర్రెన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఓర్వకల్లు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

# కారు బోల్తా ..ఇరువురికి గాయాలు



**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** మండలంలోని పెద్ద బోదనం గ్రామ సమీపంలోని కాశిరెడ్డినాయన ఆశ్రమం వద్ద 40వ నెంబరు జాతీయ రహదారిపై అదుపు తప్పి కారు బోల్తా పడి ఇరువురు మహిళలకు గాయాలైన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే తెలంగాణా రాష్ట్రం హైదరాబాదు పట్టణానికి చెందిన వాహన యజమాని శరత్ చంద్ర టిఎస్08జిఎక్స్ 5249 అను నెంబరుగల తన స్వంత కారులో బుధవారం ఉదయం తల్లి గంగమ్మ, వదిన తేజస్వినితో కలిసి వైఎస్సార్ జిల్లా, కడప పట్టణంలో ఉన్న వారి బంధువుల ఇంటికి బయలు దేరారు. శరత్ చంద్ర వాహనం నడుపుతున్న సందర్భంలో చాగలమర్రి మండలం, పెద్ద బోధనం గ్రామ సమీపంలో ఉన్న కాశీరెడ్డి నాయన ఆశ్రమం సమీపంలో జాతీయ రహదారిపై టోల్ ప్లాజా సిబ్బంది రోడ్డు పనుల నిమిత్తం ప్రమాద సూచికలు ఏర్పాటు చేశారు. ఈ తరుణంలో వేగంగా వెళుతున్న కారు అదుపు తప్పి ప్రమాద సూచికల వైపు వెళ్తుండగా, అప్రమత్తమైన శరత్చంద్ర వాహనాన్ని అదుపు చేయటానికి ప్రయత్నించగా డివైడర్కు ఢీ కొట్టి బోల్తా పడగా, ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న తల్లి గంగమ్మ, వదిన తేజస్వినిలకు గాయాలయ్యాయి. గాయపడిన వీరిని టోల్ ప్లాజా సిబ్బంది సహాయంతో కడపకు తరలించారు. దెబ్బ తిన్న కారును క్రేన్ సహాయంతో ప్రక్కకు తొలగించారు.

# రహదారికి అడ్డంగా గోడ కట్టారంటూ గొడవ

**ముగ్గురి పై కేసు నమోదు**

**గోనెగుడ్ల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెద్దనేలటూరు గ్రామంలోని వీది లోని ఓ ఇంటికి వెళ్లే రహదారికి అడ్డంగా గోడ కట్టడంతో ఇరు కుటుంబాల మధ్య జరిగిన గొడవలో ముగ్గురి పై కేసు నమోదు చేసినట్లు సీఐ రామకృష్ణయ్య తెలిపారు. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు గ్రామంలోని ఎలిషమ్మ అనే మహిళ ఇంటికి వెళ్లే దారిలో అడ్డంగా కొందరు గోడ కట్టారు. గోడ రాహదిరి అడ్డంగా ఎందుక కట్టారని ఎలిషమ్మ, తిరుమలమ్మ తోపాటు మరో ఇద్దరితో గొడవ పడింది. వీరిమధ్య గొడవ తీవ్రస్థాయికి చేరింది. దీంతో ఎలిషమ్మ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో తిరుమలమ్మ లతో పాటు మరో ఇద్దరి పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తునట్లు పోలీసులు తెలిపారు.

# నిజాయితీపరుడు దివంగతనేత దామోదరం



సంజీవయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న దళిత నాయకులు

**ఆదోని, మేజర్ న్యూస్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికినిజాయితీ పరుడు దివంగత నేత దివంగత నేత దామోదరం సంజీవయ్య అని దళిత నాయకులు సిఆర్ స్వామి, తలారి ఆంజనేయులు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానటరింగ్ సభ్యులు ఎరుకల రవి కుమార్ లు పేర్కొన్నారు. బుధవారం దామోదరం సంజీవయ్య 103 జయంతిని పురస్కరించుకొని విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అభివృద్ధి దిశగా ఆయన అడుగు జాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు మాజీ కౌన్సిలర్ లక్ష్మన్న, కేశవ మాస్టర్, బొబ్బలి కల్లుపోతుల రఘు, యాపమాన్ వీరేష్, కల్లుపోతుల రవి, బసాపురం గోవిందు, మాజీ కౌన్సిలర్ బాలాజీ నరేష్ కుమార్, ప్రతాప్, శీను, పాల్గొన్నారు.

# బుచ్చిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు





**పాములపాడు, మేజర్ న్యూస్ :** పాములపాడు సీనియర్ నాయకులు పల్లె బుచ్చిరెడ్డి (65) బుధవారం అనారోగ్యంతో కన్నుమూశారు విషయం తెలుసుకున్న నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, నందికొట్కూరు వైసిపి ఇన్చార్జి డాక్టర్ సుధీర్ ధార నాయకులతో విడివిడిగా సందర్శించి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి వెంట మాజీ సర్పంచ్ ఎల్లయ్య జూపాడుబంగ్లా మాజీ జడ్పిటిసి నాగేశ్వరరావు వెంకటేశ్వర్లు,రమేష్ఉన్నారు. డాక్టర్ సుధీర్ ధారా వెంట మాజీ సర్పంచ్ విజయసింహా రెడ్డి మాజీ ఎంపిటిసి చౌడయ్య సచివాలయ కన్వీనర్ టీఎన్ఆర్ నాగరాజు వెంకటేశ్వర రెడ్డి, ఉన్నారు. బుచ్చిరెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.

**NANDYAL MUNICIPALITY**

**e-procurement Tender Notice No.45/2023-24/E1, Dt :13-02-2024 and 46/2023-24/E1, Dt : 13-02-2024**

గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో రూ.372.89 లక్షలతో 38 పనులకు అర్హులైన కాంట్రాక్టర్ల నుంచి టెండర్లు స్వీకరించబడును. వివరాలకు e-procurement.gov.in నుండి పొందగలరు

కమిషనరు
నంద్యాల పురపాలక సంఘం

# విద్యార్థి సంఘం నాయకులు ముందస్తు అరెస్టు..



నోటీసులను అందజేస్తున్న పోలీసులు

**ఎమ్మిగనూరు టౌన్,మేజర్‌న్యూస్ :** కర్నూలు పర్యటనకు సీఎం జగన్మోహన్ రెడ్డి వస్తున్న సందర్బంగా విద్యార్థి.సంఘాల నాయకులను ముందస్తుగా ఎమ్మిగనూరు పట్టణం పోలీస్ స్టేషన్‌కు తరలించి అరెస్టు చేసి నోటీసులు అందించారు. విద్యార్థి సంఘాల నాయకులు రంగన్న, రాజేష్, వీరేష్ యాదవ్, ఉదయ్ లను నోటీసులు ఇచ్చారు.అనంతరం విద్యార్థి యువజన సంఘాల నాయకులు మాట్లాడుతూ 25 వేల ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, అన్ని శాఖల్లో ఖాళీలు పోస్టులన్నీ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. 30 రోజుల్లో టెట్, డీఎస్సీ ఎలా నిర్వహిస్తారని ఎద్దేవా చేశారు. ముందస్తు అరెస్టులు తగదని, అరెస్టులతో ఉద్యమాల ఆపలేరు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి ప్రజల్లో యువత నిరుద్యోగులు విద్యార్థులు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

# బిసిల అభ్యున్నతి చంద్రబాబుతోనే సాధ్యం



సమావేశంలో మాట్లాడుతున్న మాండ్ర శివానందరెడ్డి

**కొత్తపల్లి,మేజర్‌న్యూస్ :**బిసిలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలంటే బిసిలు తెలుగుదేశం పార్టీని గెలిపించాలని బిసిల అభ్యున్నతి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం అవుతుందని నంద్యాల పార్లమెంట్ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన కొత్తపల్లిలో జయహో బిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రజలందరూ జగన్‌ను ఇంటికి పంపేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ హాయాంలో బిసిలను అభివృద్ధి చేసేందుకు అనేక కార్పొరేషన్‌లలో రుణాలు అందించినట్లు తెలిపారు. ప్రస్తుతం కార్పొరేషన్ నిధులను ప్రక్కదారి పట్టించి నిధులను స్వాహా చేసినట్లు పేర్కొన్నారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో బడుగు, బలహీన వర్గాలను అణగతొక్కినట్లు తెలిపారు. నందికొట్కూరు నియోజకవర్గంలో టీడీపీ పాలనలో తప్ప అభివృద్ధి ఎక్కడా లేదన్నారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అధికార ప్రతినిధి జయసూర్య, మండల కన్వీనర్ నారపురెడ్డి, క్లస్టర్ కో ఆర్డినేటర్ లింగస్వామి గౌడ్, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ అడ్మిషన్ చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి





వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** అకాడమిక్ పూర్తి కాకముందే అక్రమంగా అడ్మిషన్ చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్, నగర అధ్యక్ష, కార్యదర్శులు రమణ, దామోదర్ డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని డీఈవో కార్యాల యంలో డీఈవో శ్యామ్యూల్‌కు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అకాడమిక్ పూర్తి కాకముందే అక్రమంగా పీఆర్‌వో, క్లాస్ టీచర్లతో అక్రమంగా ఎన్నికల ప్రచారం తలపించే విధంగా ఇంటింటికి వెళ్లి అడ్మిషన్ చేస్తున్న నారాయణ, శ్రీచైతన్య, భాష్యం, ఎడిఫై, హాతీనా, హైదరాబాద్, ఢిల్లీ పబ్లిక్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. నాయకులు విజయ్, క్రిష్ణ, మురళి పాల్గొన్నారు.

## కర్ణాటక టెట్రా ప్యాకెట్లు పట్టివేత

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గాజులదిన్నె గ్రామంలో రామకృష్ణ అనే వ్యక్తి అక్రమంగా కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లను అమ్మకం జరుపుతుండగా పోలీసులు పట్టు కోని మద్యంను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ రామకృష్ణయ్య తెలిపారు. ఆయన అందించిన సమాచారం మేరకు గాజులదిన్నె గ్రామంలో అక్రమంగా కర్ణాటక మద్యంను విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో గ్రామంలో పోలీసులు కాపుకాశారని గ్రామంలో రామకృష్ణ అనే వ్యక్తి అక్రమ మద్యంను అమ్ముతుండగా ఆయన నుంచి 30. కర్ణాటక టెట్రాప్యాకెట్లు 30 స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసి నట్లు సీఐ తెలిపారు.

# సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులో

**– ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**
**– ఆసుపత్రి సూపరింటిండెంట్ ఎంవిఆర్‌వి ప్రసాద్‌రావు**



మాట్లాడుతున్న ఆసుపత్రి సూపరింటిండెంట్ ప్రసాద్‌రావు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటిండెంట్ ఎంవిఆర్‌వి ప్రసాద్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యూరో, నెఫ్రాలజీ, యూరాలజీతో పాటు కిడ్నీ సంబంధిత వ్యాధులకు సంబంధించిన వైద్యులు అందుబాటులో ఉన్నారని ఈ విభాగాలలో ఖాళీగా ఉన్న పోస్టులలో వైద్యులను నియమించడం జరిగిందన్నారు.

## జయంతి జరుపుకోవడం

# గొప్ప అనుభూతి

**ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్**

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతిని జరుపుకోవడం గొప్ప అనుభూతి అని కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ అన్నారు. దామోదరం సంజీవయ్య జయంతిని పురస్కరించుకొని బుధవారం నగరంలోని నంద్యాల చెక్‌పోస్టు వద్ద ఉన్న సంజీవయ్య కాంస్య విగ్రహానికి పూలమాలలేసి నివాలులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ నాయకుడు దామోదరం సంజీవయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రైల్వే ప్రసాద్, కేదార్‌నాథ్, ప్రభుదాస్, జమ్మన్న, కృప, అబ్దుల్లా, రాజు, శేఖర్, సతీష్ పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మాజీ మంత్రి భూమా అఖిలప్రియ


రోడ్డు ప్రమాద సంఘటన స్థలంలో భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** గాజులపల్లె గిద్దలూరు రహదారిలో ఉన్న శ్రీ సర్వ నరసింహస్వామి ఆలయం సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగి ప్రాణాపాయ స్థితిలో ఉన్న యువకుడినీ గమనించిన మాజీ మంత్రి భూమా అఖిలప్రియ క్షతగాత్రుడికి వైద్యం అందించేందుకు తన సొంత కారును వైద్యశాలకు పంపించి మానవత్వం చాటుకున్నారు. మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, భార్గవ్ రామ్ దంపతులు, సోదరుడు భూమా జగద్విఖ్యాత్ రెడ్డిలు విజయవాడలో నారా చంద్రబాబు నాయుడు ని కలిసి తిరిగి ఆళ్లగడ్డ కు వస్తుండగా గిద్దలూరు ఘాట్ రోడ్ శ్రీ సర్వ నరసింహ స్వామి ఆలయం దగ్గర ఆక్సిడెంట్ జరిగి ప్రాణాపాయ స్థితి లో ఉన్న యువకుడిని గమనించిన భూమా అఖిలప్రియ తన సొంత కారు లో హాస్పిటల్ కు పంపించి మానవత్వం చాటుకున్నారు.

## ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్‌లో ఘనంగా వసంత పంచమి వేడుకలు



**నంద్యాలటౌన్,మేజర్‌న్యూస్:** పట్టణంలోని పద్మావతి నగర్‌లో ఉన్న ఎల్‌కెఆర్ గ్లోబల్ స్కూల్‌లో వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్ పర్సన్ జి.లక్ష్మీకాంత్‌రెడ్డి మరియు పాఠశాల డైరెక్టర్లు మురళీనాథ రెడ్డి డాక్టర్ కవిత కళ్యాణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ. వసంత పంచమి రోజున చిన్నారులకు అక్షరాభ్యాసం చేయడం వల్ల సరస్వతీదేవి కరుణ కటాక్షాలు మెండుగా ఉంటాయని మంచి శుభదాయకమని అన్నారు. చిన్నారుల చేత అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సనత్ కుమార్ వైస్ ప్రిన్సిపల్ నిర్మల దేవి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు


సామూహిక అక్షరాభ్యాసం నిర్వహిస్తున్న దృశ్యం

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** చాగలమర్రి పట్టణంలోని భారతి విద్యా మందిరంలో బుధవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు ఆధ్వర్యంలో సరస్వతీదేవికి ప్రత్యేక పూజలు, హెూమాలు చేసారు. అనంతరం ఎంఈఓ అనురాధ సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని చేపట్టారు తల్లిదండ్రులు తమ చిన్నారులను పాఠశాలకు తీసుకవచ్చి పలకలలో అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం ఎంపిపి వీరభద్రుడు, ఎంఈఓలు పాఠశాల ఆవరణలో ప్రహరి గోడ నిర్మాణానికి భూమి పూజ చేసారు. కార్యక్రమంలో తోడేండ్లపల్లె సర్పంచ్ గోవిందయ్య, విశ్రాంత హెచ్‌ఎం మధుసూదన్‌శర్మ, పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు పోలిశెట్టి, ఉమాదేవి, హెచ్‌ఎం ప్రస, కమిటీ సభ్యులు చెంచు సుబ్బారావు, సత్యనారాయణ, రాజేష్, నాగేంద్ర కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మిడుతూరు నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరణ



**మిడుతూరు, మేజర్ న్యూస్ :** మిడుతూరు నూతన తహశీల్దార్‌గా తులసమ్మ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు తహశీల్దార్‌గా ఏ తులసమ్మ కడప జిల్లా రాజంపేట నుండి నంద్యాల స్పెషల్ తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. అయితే ఇక్కడికి బదిలీపై మిడుతూరు తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తానని ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలపై దృష్టి సారిస్తానని ఆమె అన్నారు. అనంతరము రెవిన్యూ సిబ్బంది నూతన తహశీల్దార్‌కు స్వాగతంపలికారు. డిప్యూటీ తహసిల్దార్ షహనాజ్ ,రెవిన్యూ ఇన్స్పెక్టర్ మహమ్మద్ భాష, వీఆర్వోలు రెవిన్యూ సిబ్బంది ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు.

## దళిత జనబాంధవుడు దామోదరం సంజీవయ్య


నివాళులర్పిస్తున్న దృశ్యం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** దళిత జన బాంధవుడు దామోదరం సంజీవయ్య అని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కె.బాబురావు అన్నారు. దామోదరం సంజీవయ్య 103వ సందర్భంగా బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య నీతి, నిజాయితీతో రాష్ట్రానికి సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, అనుబంధ సంఘాల నాయకులు ఉండవల్లి వెంకటన్న, లక్ష్మయ్య, దామోదరం రాధాక్రిష్ణ, జాన్‌విల్సన్, బతుకన్న, రియాజుద్దీన్, వెంకటరెడ్డి, పోతుల శేఖర్, లాజరస్, ప్రమీల, వెంకటరాముడు, అబ్దుల్‌హై, లలిత, అభినాయుడు, గిరిధర్, సుంకన్న, గోవిందు పాల్గొన్నారు.

# ముగిసిన చౌడేశ్వరీదేవి విగ్రహ ప్రాణప్రతిష్ఠ



**బనగానపల్లెరూరల్,న్యూస్‌:** బనగానపల్లె మండల పరిధిలోని నందవరం గ్రామంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరీమాత విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం బుధవారంనాడు వైభవంగా ముగిసింది. ఆలయ ఈ.వొ రామానుజన్ ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛరణలు మేళతాళాల మధ్య యాగశాలలో మహాపూర్ణాహుతి, మహాకుంభాభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం తరువాత ఆలయ బలి వేద స్వస్తి అనంతరం ప్రాణ ప్రతిష్ట గావించిన అమ్మవారికి ప్రథమ దర్శనం కల్పించారు. ఈ మహా కుంభాభిషేక మహోత్సవంలో బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వారి సతీమణి కాటసాని జయమ్మ వారి కుమారుడు కాటసాని ఓబుల్ రెడ్డి దంపతులు మరియు నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డిలు పాల్గొని అమ్మవారికి ప్రథమ పూజలు చేశారు. ఈ మహోత్తర కార్యక్రమాన్ని తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. అనంతరం భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలి

**– ప్రభుత్వ వైఖరికి నిరసనగా నల్లబ్యాడ్జిలతో నిరసన**


కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఏపీ జేఏసీ నాయకులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మికల, పెన్షనర్లకు రావాల్సిన ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ ఏపీ జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం కర్నూలు కలెక్టరేట్ ఎదుట ఉద్యోగ సంఘాల నాయకులు నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ ఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి జవహర్‌బాబు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మొండివైఖరిని నిరసనగా ఉద్యోగ వర్గాల డిమాండ్ల సాధన కోసం ఏపీ ఏజేసీ ఆధ్వర్యంలో నిరంతర పోరాటాలు చేస్తామన్నారు. ఐఆర్‌డీఏలు, 11వ ఆర్సీలకు అనుగుణంగా చెల్లించాల్సిన మధ్యంతర భృతిని చెల్లించకపోవడం బాధకరమన్నారు. ఇచ్చిన జీవోలను సైతం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. అంతకుముందు ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు గోకారి, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రవికుమార్‌ల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఉద్యోగస్తులకు నల్లరిబ్బన్లు అందజేశారు. అనంతరం కలెక్టర్ జి.సృజనకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు శ్రీనివాసులు, కాశన్న పాల్గొన్నారు.

# గోస్పాడు మండలంలో రూ.6 కోట్లతో అభివృద్ధి పనులు


పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** గోస్పాడు మండల పరిధిలో రూ. 6.22 కోట్లతో అభివృద్ధి పనులను నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రకిషోర్‌రె డ్డి ప్రారంభించారు. గోస్పాడు మండలంలోని గోస్పాడు, చింతకుంట్ల, జూలేపల్లి, నెహ్రూనగర్, తేళ్లపూరి గ్రామాల్లో బుధవారం రూ. 6.22 కోట్ల వ్యయంతో 9 వ్యవసాయ సహకార సంఘం బహుళ ప్రయోజనాల సౌకర్యాల గోడౌన్లు, గోస్పాడులో రూ. 35 లక్షలతో సచివాలయం, రూ. 45 లక్షలతో స్త్రీ శక్తి భవనాలను ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి, రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మెన్ పిపి నాగిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మెన్ మహేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన పంట దిగుబడులను నిల్వ చేసుకునేందుకు ఆయా గ్రామాల్లో, సమీప గ్రామాల్లో గోడౌన్లు ఉండటం ఎంతో ప్రయోజకరంగా ఉంటుందని అన్నారు. ప్రైవేట్ గోడౌన్లను ఆశ్రయించకుండా సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోడౌన్లలో ధాన్యంను నిల్వ చేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ప్రహల్లాద్‌రెడ్డి, ఏపీఎస్పీడిసిఎల్ డైరెక్టర్ డా.శశికళారెడ్డి, కాంతారెడ్డి, పార్ధసారధిరెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ .మురువణీ పాఠశాలను ఎంఇఓలు ఆకస్మిక తనిఖీ

**మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంఇఓ.రామ్మూర్తి**

**హెచ్. మురువణీ పాఠశాలను సందర్శించిన ఎంఇఓలు..**



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని హెచ్. మురువణీ గ్రామంలో యాన్యువల్ ఇన్స్పెక్షన్ సందర్భంగా బుధవారం మండల విద్యాశాఖాధికారిలైన సువర్ణ సునీలియం. రామ్మూర్తిలు కలిసి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఇందులో మండల విద్యాశాఖాధికారులు పాఠశాలప్రార్థనానికి ముందే హజరై పాఠశాలకు సంబంధించిన పలు రికార్డులను వారు పరిశీలించారు. అలాగే ఉపాధ్యాయులు హజరు. భోధన పద్ధతులను పరిశీలించడం జరిగింది. ఉపాధ్యాయ లేస్సన్ ప్లాన్. వారి యొక్క డైరీలను కూడా పరిశీలించారు. అలాగే పాఠశాలలకు ప్రతి ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా హాజరు కావాలని ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దాలని వారు ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం మధ్యాహ్నం భోజనం పథకాన్ని కూడా వారు పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యత కలిగిన భోజనం వడ్డించాలని వంట నిర్వాహకులను హెచ్చరించారు. వీరి వెంట పాఠశాలప్రధానోపాధ్యాయులు. ఎంఐఎస్ కోఆర్డినేటర్ పాల్గొన్నారు.

# ఓటరుగా నమోదు చేయించండి

**– జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్‌రావు**



**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :**

18ఏళ్లు నిండిన వారందరినీ ఓటరు గా నమోదు చేయించడానికి సహకరించాలని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్‌రావు రాజకీయ పార్టీ ప్రతినిధులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో తుది ఓటర్ల జాబితా ప్రచురణ, పోలింగ్‌స్టేసన్లలో మౌలిక వసతుల గురించి రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్‌వో మాట్లాడుతూ అన్ని పోలింగ్‌స్టేషన్లలో మౌలిక వస తులను కల్పిస్తున్నామన్నారు. పలువురు రాజకీయ ప్రతినిధులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుక రాగా వాటిని పరిష్కరిస్తామన్నారు. బీజేపీ ప్రతినిధి సాయిప్రదీప్, టీడీపీ ప్రతినిధి ఎల్‌వి. ప్రసాద్, వైసీపీ ప్రతినిధి కె. పుల్లారెడ్డి, సీపీఐ, ఇండియన్ కాంగ్రెస్ ప్రతినిధులు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళి పాల్గొన్నారు.

# వైకాపాకు గట్టి షాక్

**మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో నేడు తెదేపాలో చేరనున్న సిపి .తిమ్మారెడ్డి కుటుంబం**

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ తాలూకాలో వైకాపాకు గట్టి షాక్ తగిలింది. నేడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ సిపి తిమ్మారెడ్డి కుటుంబం తెదేపా తీర్థం పుచ్చుకోను న్నారు. ఆళ్లగడ్డ తాలూకాలో సిపి తిమ్మారెడ్డి కుటుంబానికి మంచి పేరు ఉంది. బలమైన వర్గం ఆ కుటుంబానికి ఉంది. సిపి తిమ్మారెడ్డి తదనంతరం వారి కుటుంబం గంగుల కుటుంబం తో ప్రయాణం చేసింది. దాదాపు 20 సంవత్సరాల పాటు ఆ కుటుంబం గంగుల కుటుంబం తో ప్రయాణం చేసి వారి గెలుపు ఓటముల్లో కీలకపాత్ర వహిం చింది. సిపి తిమ్మారెడ్డి తదనంతరం ఆయన రాజకీయ వారసునిగా ఆయన మనువడు కేంద్ర కాటన్ బోర్డు మాజీ డైరెక్టర్ చింతకుంట శ్రీనివాస్ రెడ్డి అలియాస్ వాసు ఆళ్లగడ్డ నియోజక వర్గ రాజకీయాల్లో కీలకపాత్ర వహించారు. గంగుల ప్రతాపరెడ్డి నుండి ఆయన సోదరుడు గంగుల ప్రభాకర్ రెడ్డి, గంగుల ప్రభాకర్ రెడ్డి తనయుడు ప్రస్తుత శాసనసభ్యులు గంగుల నానికి రాజకీయాల్లో చేదోడువాదోడుగా ఉంటూ వారి గెలుపుకు కీలకపాత్ర వహించారు. ప్రస్తుత పరిస్థితుల్లో వాసుతోపాటు ఆయన కుటుంబ సభ్యులు తెదేపాలో చేరడం వైసిపికి షాక్ లాంటిదే. వాసు చేరికతో ఆళ్లగడ్డ నియోజకవర్గం రాజకీయాల్లో పలుమార్పులు చోటు చేసుకోనున్నాయి. వాసు చేరికతో ఆళ్లగడ్డ నియోజకవర్గంలో తెదేపాకు మంచి బలం చేకూరనుంది.



**కేంద్ర కాటన్ బోర్డు మాజీ డైరెక్టర్ చింతకుంట శ్రీనివాస్ రెడ్డి (వాసు)**

## బాస్కెట్ బాల్ పోటీలలో మొదటి స్థానం కైవసం చేసుకున్న ఎస్‌డిఆర్ స్కూల్



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** కర్నూలు నగరంలోని ఔట్ డోర్ స్టేడియం లో గత రెండు రోజులుగా జరుగు తున్న బాస్కెట్ బాల్ పోటిలలో 'మాంటిస్సోరి ఇంటర్ నేషనల్ స్కూల్ పై ఎస్‌డి ఆర్ స్కూల్ బాలికల జట్టు 21-10 పాయింట్ల తేడాతో మొదటి స్థానం కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా ఎస్‌డిఆర్ వరల్డ్ స్కూల్ లో అభినందన సభ ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా చైర్మన్ శనివారపు కొండా రెడ్డి ,మరియు స్కూల్ ప్రిన్సిపాల్ విజయ శేఖర్ పాల్గొన్నారు. ప్రతిభ కనబరచిన విద్యార్థునిల గురించి స్కూల్ ప్రిన్సిపాల్ విజయ శేఖర్ మాట్లాడుతూ ఉమ్మడి కర్నూల్ జిల్లా అంతర్ స్థాయి విభాగంలో ఎస్‌డిఆర్ బాలికల జట్టు మొదటి స్థానం కైవసం చేసుకోవటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జట్టు విజయానికి కారకులైన కోచ్ ముక్కమల్ల నవీన్ కుమార్ మరియు పి ఈ టి సుజాత ని ప్రత్యేకంగా స్కూల్ చైర్మన్ కొండా రెడ్డి మరియు ప్రిన్సిపాల్ విజయ శేఖర్ అభినందిచారు.

# ఘనంగా గోడల వీర హనుమంతరాయుడి వార్షికోత్సవం



**కొలువుతీరిన శ్రీశ్రీశ్రీ గోడల వీరహనుమంతరాయుడు**



**ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం**

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** కల్లూరు ఎస్టేట్‌లోని దామోదర్ ఆయిల్స్(కర్నూలు ఆయిల్స్) నిర్మించి నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ గోడల వీర హను మంతరాయుడు ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో ఉదయం గణపతిపూజ,పుణ్యావాచనం, దీక్షాధరణలు ఘనంగా జరిగాయి. ఈ పూజా కార్యక్రమం లో దామోదర్ ఆయిల్స్ అధినేత మహేశ్వరరెడ్డి దంపతులు, రాజేష్‌రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఆలయ పూజరి నరసింహయ్య తోపాటు చక్రవర్తులు జీవానాచార్యుల బృందం ఆధ్వర్యంలో విశేష పంచామృతాభిషేకం, నవగ్రహ మాతృక, వాస్తు ఆరాధన, రుద్రయాగం, మహాపూర్ణాహుతి, విశేష హారతి వంటి పూజా కార్యక్రమాలు జరిగాయి. పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, బీజేపీ అగ్ర నాయకురాలు బైరెడ్డి శైబరి, సుబ్బారెడ్డి ఆలయానికి వచ్చి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి మహేశ్వరరెడ్డి, రాజేష్‌రెడ్డి ఘనస్వాగతం పలికారు. ద్వితీయ వార్షికోత్సవం సందర్భం గా ఆలయ ఆవరణలో భజనలు, కోలాటలు, బండలాగుడు పోటీలు, కబడ్డీ పోటీలు నిర్వహించారు.ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ప్రభాకర్‌రెడ్డి, రంగప్పతోపాటు సురేష్‌రెడ్డి, సర్వేశ్వరరెడ్డి, రమణారెడ్డి పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీ కావాలి..!

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** జాబ్ లెస్ క్యాలెండర్ తో రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు చెవిలో పువ్వు పెట్టిందని,దగా డీఎస్సీ వద్దు 26 వేల పోస్టులతో కూడిన మెగా డీఎస్సీ కావాలని,డీఎస్సీకిఅర్హత వయస్సు 46 ఏళ్లకు పెంచాలని ఏబీవీపీ కన్వీనర్ మారుతి పేర్కొ న్నారు. బుధవారం వైస్సార్ కూడలి వద్ద నిరసన చేపట్టారు.వారు మాట్లాడుతూ.. డీఎస్సీ తయారీకి కనీసం 45 రోజులు సమయం ఇవ్వాలని, ఎన్నికల ముందు ఉద్యోగ నోటిఫికేషన్ల అని ఇది ప్రభుత్వానికి సిగ్గుచేటు అన్నారు. కేవలం ఎన్నికల కోసమే ఎన్నికల ముందు వైసీపీ ప్రభుత్వం నిరుద్యోగులను మభ్య పెట్టడానికి ఈ నోటిఫికేషన్ ఇచ్చిందన్నారని ఆరోపించారు. విద్యార్థులు, నిరుద్యోగులు కూడా గద్దె దించేందుకు సిద్ధంగానే ఉన్నారని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు కృష్ణ, మల్లికార్జున, గోవర్ధన్, చందు మరియు నాయుడు పాల్గొన్నారు.




## సచివాలయ నిర్మాణాన్ని పరిశీలించిన ఎంపీడీవో

**పాములపాడు,మేజర్ న్యూస్ :** పాములపాడు మండల పరిధిలోని చెలిమిల్లలో నూతనంగా నిర్మిస్తున్న సచివాలయ భవనాన్ని బుధవారం ఎంపీడీవో సరస్వతి భవన నిర్మాణాన్ని పరిశీలించారు.నిర్మాణం త్వరగా చేపట్టాలని గుత్తేదారులను ఆదేశించారు. అనంతరం జూటూరు తుమ్మలూరు గ్రామాలలోని సచివాలయాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన సంబంధించి ఈ కేవైసీలను పరిశీలించారు జగనన్న కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న గృహాలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తాగునీటి కోసం ప్రజల ఇక్కట్లు..

**మర్మతులకు నోచుకోని చేతి పంపు బోర్లు..**

**పట్టించుకోని గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి..**

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని గంగులపాడు గ్రామంలో మంచి నీటిచేతిపంపుబోర్లు మర్మతులకు నోచుకోక నెలు గడుస్తున్నా అటు గ్రామపంచాయతీ సర్పంచ్ గాని ఇటు గ్రామాపంచాయతీ కార్యదర్శి కాని ఏమాత్రం పట్టించుకోవడం లేదని గ్రామస్తులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ముఖ్యంగా గ్రామంలో 3.4.చేతి పంపు బోర్లు ఉన్నాయన్నారు. అయితే మర్మతులకు నోచుకోకపోవడంతో తాగునీటి కోసం వ్యవసాయ బావుల బోర్లు వద్దకు వెళ్లి మంచినీరు తెచ్చి కుందామంటే వారు కూడా తమను బోర్లు వద్దకు రాకుండా అడ్డుకుంటారని వారు తెలిపారు. వారని ఒకసారి పెద్దకడుబూరు సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకు నుంచి తమగ్రామానికి మంచి నీరు సరఫరా అవుతోంది. అయిన కేవలం తాగడానికి తప్పా ఆనీరు కూడా తమ గ్రామానికి సరిపడా నీరు సరఫరా కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మినీ నీటి ట్యాంకులకు మంచి నీరు సరఫరా కావడం లేదని వారు వాపోతున్నారు. నీటి ట్యాంకులు కూడా ముళ్ల పోదలో ఉన్నాయన్నారు. తాగునీటి సమస్య పరిష్కరించాలని ఇటీవల అధికారులు ప్రజాప్రతినిధుల దృష్టికి సమస్యను తీసుకెళ్లిన ఫలితం శూన్యం అన్నారు. ఇప్పటికైనా గ్రామీణా నీటి సరఫరా విభాగం అధికారులు స్పందించి తమ గ్రామంలో చెడిపోయిన చేతిపంపులు బోర్లుకు మర్మతులు చేయించి తాగునీటి సమస్య పరిష్కరించాలని పలువురు గ్రామస్తులు అధికారులను కోరారు.




**గంగులపాడులో మర్మత్తులకు నోచుకోని చేతి పంపుబోర్లు**

## బకాయిల కొరకు నల్లబ్యాడ్జీలతో నిరసన



**నల్లబ్యాడ్జీలతో నిరసన తెల్పుతున్న దృశ్యం**

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె పట్టణంలోని కస్బా ప్రాథమిక పాఠశాలలో భోజన విరామ సమయంలో యూటిఎఫ్ మండలాధ్యక్షుడు ఎన్. ప్రతాప్ ఆధ్వర్యంలో బకాయిల కొరకు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ జిల్లా సహ అధ్యక్షులు సత్యప్రకాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల ప్రావిడెంట్ ఫండ్, ఎపీజిఎల్ఐ, గ్రాడ్యూవిటి మొదలైన ఆర్థిక బకాయిలను మంజూరు చేయడంలో నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. అంతేకాకుండా రెండు సంవత్సరాల కాలం నుండి సరెండర్ లీవ్ మంజూరు చేయలేదన్నారు. సిపిఎస్‌ను రద్దు చేయాలని మధ్యంతర భృతిని 30శాతం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కన్వీనర్ యు. దస్తగిరి, ఉపాధ్యక్షులు క్రిష్ణయ్య, జిల్లా కౌన్సిలర్ కె.ఎం నాగరాజు, అబ్దుల్ కలీమ్, అబ్దుల్ షరీఫ్, అబ్దుల్లా, రావు, జిల్లా మహిళా కౌన్సిలర్ పుష్పలత, నారాయణ రెడ్డి, రంగన్న, కళావతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అక్షరభ్యాస కార్యక్రమం

**దొర్నిపాడుమేజర్,న్యూస్ః** మండల కేంద్రమైన దొర్నిపాడు అంగన్‌వాడి సెంటర్ - 3 నందు వసంత పంచమి సందర్భంగా ప్రీ స్కూలు పిల్లలకు అక్షరభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీచర్ వెంకట సుబ్బమ్మ మాట్లాడుతూ అక్షర ఆరంభం అనేది హిందూ ధర్మశాస్త్ర సాంప్రదాయాల ప్రకారం ఒక ఆచారమని ఈ అక్షరభ్యాస కార్యక్రమం పిల్లల కోసం బంగారు భవిష్యత్తు కోసం శ్రీ సరస్వతీదేవి సన్నిధిలో ప్రత్యేక పూజలు జరిపి అక్షరాలు దిద్దడం ప్రారంభిస్తారని అన్ని విద్యలకు వాగ్దేవే ఆధారమని కనుక పిల్లలకు సరస్వతీదేవి గుడిలో అమ్మ సన్నిధిలో అక్షరాలు దిద్దడం నేర్పించడం జరుగుతుందని ఆమె తెలిపారు. వసంత పంచమినాడు జ్ఞానానికి అధినేత ఆదిదేవత సరస్వతీదేవిని పూజిస్తారని కలలు, విజ్ఞానం, అష్టకళలు మొదలైన వాటిని చదువులతల్లి సరస్వతీదేవి అంశలుగా పెద్దలు చెబుతుంటారని అటువంటి తల్లి సరస్వతీదేవి ప్రీతిపాత్రమైనరోజు కావడంతో ఈ అక్షరభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్ వెంకటసుబ్బమ్మ, విద్యార్థినీ విద్యార్థులు విద్యార్థినీ తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# జీజీహెచ్‌కు వైద్యపరికరాలు విరాళం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు రేణుక మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ బుధవారం వైద్యపరికరాలు అందజేసింది. వెంకీ కంపెనీకి చెందిన రెండు సక్సెస్ ఆపరేటర్స్, ఐదు డైమండ్ బీపీ ఆపరేటర్స్‌ను విరాళంగా అందజేసినట్లు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వి.వెంకటరంగారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణుక మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సిబ్బంది లింగన్న పాల్గొన్నారు.



**వైద్యపరికరాలు అందజేస్తున్న దృశ్యం**

### వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా

# చర్యలు తీసుకుంటాం

- నీటి సమస్య ఉంటే తమ దృష్టికి తెస్తే పరిష్కరిస్తాం
- మున్సిపల్ కమీషనర్, ఛైర్మెన్, కోఆప్షన్ మెంబర్


పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న మారూఫ్ ఆసియా

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** వేసవిని దృష్టిలో ఉంచుకొని పట్టణంలోని అన్ని వార్డుల్లోని నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని, వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూస్తామని మున్సిపల్ కమీషనర్ హరిప్రసాద్, ఛైర్మన్ మారూఫ్ ఆసియా, కోఆప్షన్ మెంబర్ ఎంఎ రషీద్‌లు అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా భూగర్భజలాలు ఇప్పటికే ఇంకిపోతున్నాయని, వేసవి ప్రారంభంలోనే నీటి సమస్య అక్కడక్కడ ఉందని, తగు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వేసవిలో నీటి సమస్య తీవ్రతరం కాకుండా ఉండేందుకు ముందస్తుగా తగు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. నీళ్లు ఉన్న బోర్లు, చేతిపంపులను పరిశీలించి మరమ్మత్తులు చేసి నీటిసమస్య లేకుండా చూస్తామని అన్నారు. నీటిని సరఫరా చేసే మోటర్లు చెడిపోతే వాటి స్థానంలో వెంటనే మోటర్లు బిగించేందుకు తగు విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పట్టణంలో ఏ వార్డులోనైనా నీటి సమస్య తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని, వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. పట్టణ ప్రజలు కూడా మున్సిపల్ అధికారులకు సహకరించాలని, వర్షాభావ పరిస్థితుల కారణంగా నీటి సమస్య అధికంగా ఉంటుందని, ఉన్న నీటిని పొదుపుగా వాడుకొని వేసవిలో నీటి సమస్య నుంచి మనల్ని మనము కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాజగోపాల్ పాల్గొన్నారు.

## దేవరలో పాల్గొన్న గౌరు దంపతులు


పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కల్లూరు మండల పరిధిలోని ఉలిందకొండ గ్రామంలో జరుగుతున్న పెద్దమ్మతల్లి జాతర, గ్రామ దేవర మహోత్సవంలో పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి, ఎమ్మిగనూరు మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ఇవి రమణ, పెరుగు పురుషోత్తంరెడ్డి, ప్రభాకర్‌యాదవ్, బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, జవ్వాజి గంగాధర్‌గౌడ్, కాసాని మహేష్‌గౌడ్, ఇద్దంశ్రీకాంత్, కరీం పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధి కోసం టీడీపీని గెలిపించండి

### - టీడీపీ ఇన్‌ఛార్జీ కేఈ శ్యామ్‌కుమార్


మాట్లాడుతున్న కేఈ శ్యామ్‌కుమార్

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** రాష్ట్రాభివృద్ధి కోసం రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేయాలని టీడీపీ ఇన్‌చార్జి కేఈ శ్యామ్‌కుమార్ కోరారు. బుధవారం బొందిమడుగుల గ్రామంలో మాజీ సర్పంచ్ సర్పంచ్ బి.వెంకటరాముడు స్వగృహంలో జరిగని ఓ కార్యక్రమంలో కేఈ శ్యామ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి జరిగిదంటే టీడీపీ హయాంలోనే జరిగిందన్నారు. గ్రామాల్లో తమ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలను వివరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కేపీ బాలన్న, వెంకటరాముడు, మోహన్, కెపి రమేష్ పాల్గొన్నారు.

### నారాయణ ప్రైమ్ స్కూలులో

## ఘనంగా వసంత పంచమి వేడుకలు


అక్షరాభ్యాసం చేయిస్తున్న దృశ్యం

**ఆస్పరి, మేజర్ న్యూస్ :** నారాయణ ప్రైమ్ స్కూలులో ఘనంగా సరస్వతీ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం వసంత పంచమి వేడు కలను పురస్కరించుకొని విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహించినట్లు ప్రధా నోపాధ్యాయులు నరేశాచారి పేర్కొన్నారు.ఆయన మాట్లాడుతూ, సరస్వతి మాతను పూజించుకుంటే సర్వ బుద్ధులు, బుద్ది వంతులవుతారన్నారు. అనంతరం మూడు సంవత్సరాలైన విద్యార్థులకు వారి తల్లిదండ్రులచే అక్షరాభ్యాసం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల బృందం దీప్తి, సతీష్ కుమార్, ఆంజి, ఈశ్వర, రమాదేవి, బాలు, నిజం, రేష్మ, ఆంజినమ్మ, పద్మావతి, శ్రీదేవి, సంజన్న, గంగాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు


బాధ్యతలు చేపట్టిన ఎస్.ఐ

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్:** శాంతి భద్రతల విషయంలో విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ గోపినాథ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గ కేంద్రంలో బదిలీల్లోభాగంగా, మంత్రాలయం పోలీస్ స్టేషన్‌లో ఎస్.ఐగా గోపినాథ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏటువంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా బాధ్యతలను నిర్వహిస్తానని, ఎవరైనా చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వైసీపీలో చేరిన 10వ వార్డు టీడీపీ కార్యకర్తలు


టీడీపీని వీడి వైసీపీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానం పలికిన ఎమ్మెల్యే శిల్పా రవి

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, నంద్యాల నియోజకవర్గంలో శిల్పా సేవా సమితి ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలకు యువత ఆకర్షితులై వైయస్సార్‌లోకి రావడం అభినందనీయమని ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని 10వ వార్డులో 150మంది యువకులు కౌన్సిలర్ మజీద్ వైసీపీ నాయకులు ఆర్ల వెంకటస్వామి, ఖాద్రి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న చేస్తున్న సుపరిపాలన అభివృద్ధి సంక్షేమం తదితర వాటిపై యువత మొగ్గుచూపుతున్నారన్నారు. రాష్ట్ర దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని యువతలో చైతన్యం రావడం సంతోషంగా ఉందని పార్టీకి వెన్నముఖలా యువత పని చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జాఫర్, ఇలియాస్, ఫైరోజ్, సలీం, అఫ్రోజ్, కరిముల్లా, జమాల్, సైఫుల్లా పాల్గొన్నారు.

# చిన్న మొత్తాల పొదుపు జీవితానికి మలుపు


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** చిన్న మొత్తాల రూపంలో జమ చేసుకుంటే రాబోయే కాలంలో జీవితానికి ఉపయోగపడుతుందని నంద్యాల పోస్టల్ శాఖ ఏఎస్పీ కె.సత్యనారాయణరావు తెలిపారు. బుధవారం నంద్యాల మండలంలోని పులిమద్ది గ్రామంలో పోస్టల్ శాఖ ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన పథకాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణరావు మాట్లాడుతూ చిన్న పొదుపుతో ఎంతో లాభదాయకమైన మొత్తాన్ని పొందవచ్చని అన్నారు. సుకన్య సమృద్ధి పథకం ఆడపిల్లలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వారికి అతి తక్కువ ప్రీమియంతో భీమా సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. అందరి కంటే ఎక్కువ బోనస్ అందించడం జరుగుతుందని అన్నారు. పోస్టల్ శాఖ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఓసి నరసింహ, రామశేషిరెడ్డి, బిపిఎం, ఏపీఎంలు, తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపు కేంద్రాలపై నిర్ణయం తీసుకుంటాం


రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షిస్తున్న కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** రాబోయే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఓట్ల లెక్కింపు కేంద్రాలపై నిర్ణయం తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం ఓట్ల లెక్కింపు కేంద్రాలు, ఓటర్ల జాబితా, స్ట్రాంగ్ రూంల నిర్వహణ తదితర అంశాలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో డీఆర్వో పద్మజ, కాంగ్రెస్ పార్టీ తరపున సయ్యద్ రియాజ్‌బాషా, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి శివరామిరెడ్డి, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు, కశెట్టి చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఓట్ల లెక్కింపు కేంద్రాలపై రాజకీయ పార్టీలు సూచించిన అంశాలను పరిగణలోకి తీసుకుని నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ఆర్‌జీఎం కళాశాల ఓట్ల లెక్కింపు కేంద్ర నిర్వహణకు ఆక్షేపించడంతో రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఎస్‌వీఆర్ ఇంజనీరింగ్ కళాశాల, శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు కేంద్రాలకు అనుకూలంగా ఉన్నాయని వీటిపై కూడా ఆక్షేపణలు ఎదురైతే కర్నూలు జిల్లా రాయలసీమ యూనివర్శిటీలో ఓట్ల లెక్కింపు కేంద్రాల నిర్వహణకు చర్యలు తీసుకుంటామన్నారు. ఓటర్ల జాబితాలో ఫారం-6,8 ద్వారా కొత్తగా నమోదు, సవరణలు చేపడుతున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. జాబితాలో తొలగింపుకు సంబంధించి నివేదికలు కలెక్టర్ కార్యాలయానికి సమర్పించాలని అన్ని నియోజకవర్గాల ఈఆర్వోలకు ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ తెలిపారు. ఈసమావేశంలో ఈఆర్వోలు, ఎన్నికల విభాగపు అధికారులు పాల్గొన్నారు.

## బుగ్గ రామేశ్వరునికి మాజీ ఎమ్మెల్యే పూజలు



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కాల్వబుగ్గలో వెలసిన శ్రీ బుగ్గరామేశ్వరుడికి పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి, నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ ప్రధాన అర్చకులు కల్లె లక్ష్మీనారాయణశర్మ శాస్త్రోక్తంగా వేద ఆశీర్వచనలు అందించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం కోనేరు, కాల్వలను పరిశీలించారు. వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.

### బాలీవుడ్ బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్

## గదర్-2 జీ తెలుగులో




గదర్-2లోగో

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** తెలుగు ఎంటర్‌టైన్‌మెంట్ ఇండస్ట్రీలో అత్యంత ఆ దరణ పొందిన ఛానెల్లో ఒకటైన జీ తెలుగు తన ప్రేక్షకులను అలరించేందుకు అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటోంది. వారం వారం సరికొత్త సినిమాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు మరో బ్లాక్‌బస్టర్ హిట్‌ను ఈ ఆదివారం కానుకగా అందించనుంది. 2023లో బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టించిన గదర్-2ని వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా తెలుగులో ప్రసారం చేయనుంది. ఎమోషనల్ ఎంటర్‌టైనర్ గదర్-2 ఫిబ్రవరి 18ఆదివారం సాయంత్రం 5.30గంటలకు మీ జీ తెలుగులో..!

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన గౌరు వెంకటరెడ్డి



కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న గౌరు వెంకటరెడ్డి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని లొద్దిపల్లె గ్రామానికి చెందిన పోతురాజు దేవరాజు రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి బుధవారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతదేహానికి నివాళులర్పించారు. మనోధైర్యంతో ఉండాలని టీడీపీ మీ కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు పరమేశ్వరరెడ్డి, పెద్దగిడ్డయ్య, నాగస్వామి, జీవన్ పాల్గొన్నారు.

### పాఠశాల సమస్యలను పరిష్కరించలేని

## బిల్లేకల్లు హెచ్‌ఎంను సస్పెండ్ చేయాలి

**ఆస్పరి మేజర్ న్యూస్ :** పాఠశాల సమస్యలను పరిష్కరించలేని బిల్లేకల్లు హెచ్‌ఎంను సస్పెండ్ చేయాలని విద్యార్థి యువజన సంఘాలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, టిఎన్ఎస్ఎఫ్, ఎఐఎస్ఎఫ్ మండల కార్యదర్శులు మసాల రమేష్, రవి, సిద్దు, లక్ష్మన్నలు మాట్లాడుతూ, బిల్లేకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. తాగడానికి నీరు లేక పొలాల, బోర్ల వద్ద వెళ్తున్నారు. పిల్లల చేత అనేక పనులు చేయించుకుంటూ, బాల కార్మిక చట్టాన్ని వ్యతిరేకంగా ఆమె పనిచేయిస్తున్నారు. ఈ విషయాలపై విద్యార్థి యువజన సంఘాల నాయకులు అడిగితే నాకు ఏటువంటి సంబంధం లేదని, మీరు ఏమైనాచేసుకోండంటున్నారు. పని చేస్తున్న సిబ్బంది కూడ హెచ్‌ఎంకు వత్తాసు పలుకుతున్నారు. పాఠశాల హెచ్‌ఎంను సస్పెండ్ చేసి సిబ్బందిపై వెంటనే చర్యలు తీసుకోవాలని పాఠశాల వద్ద నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన సంఘాల నాయకులు షఫీ, చంద్ర, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### వసతి గదుల నిర్మాణానికి

# భూమి పూజ

### - క్షేత్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం
### - ఎమ్మెల్యే శిల్పా



మహానంది క్షేత్రంలో భూమి పూజ చేస్తున్న దృశ్యం

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి చేసేందుకు తన సంపూర్ణ సహకారాన్ని అందిస్తూ భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తామని శ్రీశైల నియోజకవర్గ ఎమ్మెల్యే , ఏథిక్స్ కమిటీ ఛైర్మన్ శిల్పా చక్రపాణిరెడ్డి తెలిపారు. బుధవారం మహానంది క్షేత్ర పరిధిలో దేవస్థానం నిధులు రూ. 10.50 కోట్లతో నిర్మిస్తున్న వసతి గదుల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏజెన్సీ ఉద్యోగులకు తమ వేతనాన్ని పెంచడంతో ఎమ్మెల్యేను, ఈవోను సత్కరించారు. భూమి పూజ కార్యక్రమంలో భాగంగా వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మల వేదమంత్రాలతో ఎమ్మెల్యే శిల్పాతోపాటు ఈవో కాపు చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఛైర్మన్ కొమ్మ మహేశ్వరరెడ్డి, తదితరులచే గణపతి పూజ, పుణ్యాహవాచనం, భూశుద్ధి కార్యక్రమం నిర్వహించి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా శిల్పా చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ క్షేత్రం అభివృద్ధికి దాతలు సహకరించాలన్నారు. అందరి సహకారం ఉంటేనే ఆలయాలు అభివృద్ధి చెందుతాయన్నారు. క్షేత్ర పరిధిలో రూ. 2 కోట్ల నిధులతో నిర్మిస్తున్న బ్యూటిఫికేషన్ పనులు త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. సిబ్బంది అవినీతి రహిత విధులు నిర్వహిస్తూ క్షేత్ర అభివృద్ధికి పాటు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చలం చలం శిరీష , ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ మహేశ్వరరెడ్డి, ఏఇఓ మధు తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలు స్మరించుకుందాం



నివాళులర్పిస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** అమరుల త్యాగాలను స్మరించుకుందామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర అన్నారు. బుధవారం నగరంలోని 46వవార్డు రైల్వేస్టేషన్ ఎదురుగా పుల్వామా వీరజవానుల చిత్రపటానికి క్యాండిల్ వెలిగించి నివాళులర్పించారు. భారతీయులకు ఫిబ్రవరి 14బ్లాక్ డే అన్నారు. దేశచరిత్రలోఅతి పెద్ద ఉగ్రదాడి అన్నారు. నాటి అమరుల త్యాగాలను స్మరించుకుంటామన్నారు. నాటి గాయాలను నేటికి మరువలేకపోతున్నామన్నారు. దేశ రక్షణ కోసం అమరులైన జవానుల త్యాగాలు వృధా కాకూడదన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి ఖాన్, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి రామాంజనేయులు, ట్రెజరర్ లోకేశ్వరయ్య, భూపాల్‌శర్మ, శివయ్యశెట్టి, పల్ల శివ, గోపాల్, శ్రీను పాల్గొన్నారు.

### రాప్తాడులో జరిగే సిద్ధం కార్యక్రమాన్ని

## జయప్రదం చేయండి



గోడ పత్రికలను విడుదల చేస్తున్న వైసీపీ నాయకులు

**పత్తికొండటౌన్, మేజర్‌న్యూస్ :** ఈనెల 18వ తేదిన రాప్తాడు నియోజకవర్గంలో జరిగే సిద్ధం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాజీ ఎంపిపి నాగరత్నమ్మ, కెడిసిసి బ్యాంకు జిల్లా మాజీ వైస్ ఛైర్మన్ రామచంద్రారెడ్డిలు పిలుపునిచ్చారు. బుధవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న వైఎస్సార్ ప్రభుత్వాన్ని మరోకసారి ప్రజలు ఆశీర్వాదించాలన్నారు. ప్రజలకు మోసపూరితమైన మాటలు చెబుతున్న ప్రతి పక్ష నాయకుల విధానాల గురించి సిద్ధంసభలో తెలియజేస్తారన్నారు. అనంతరం వారు గోడ పత్రికలను విడుదల చేశారు. పత్తికొండ నియోజకవర్గ ప్రజలు సిద్ధం కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ మాజీ వైస్ సర్పంచు సోమశేఖర్, హోసూరు చంద్రన్న, కాంట్రాక్టర్ పాల బాషా, శ్రీకాంత్‌రెడ్డి, టైలర్ రంగన్న, హోటల్ మల్లికార్జున స్వామి, బండి మస్తాన్, సుంకన్న, వార్డు మెంబర్ శేక్షావలి, కొండగేరి లింగ న్న, పందికోన మల్లి, ఎంఎస్ మధు, తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఎక్కడ



సమావేశంలో మాట్లాడుతున్న ముస్లీం నాయకులు

**నంద్యాలఅర్బన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉర్దూ ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఎక్కడ అని సిఎం జగన్మోహన్‌రెడ్డి పై ముస్లీం సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. బుధవారం ముస్లీం ఫెడరేషన్ కార్యాలయంలో ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి మహబూబ్‌బాషా, యువజన విభాగం రాష్ట్ర కన్వీనర్ సుహేల్ రాణా, ఎంహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి ముల్లా ఖాజా హుస్సేన్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 30 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పిన జగన్ 6 వేల ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయడం దుర్మార్గమని అన్నారు. వివిధ జిల్లాల్లో ఖాళీగా ఉన్న ఉర్దూ ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్‌లో పొందు పరచకపోవడం రాష్ట్ర ప్రభుత్వ దుర్మార్గ చర్య అని అన్నారు. 35 లక్షలకు పైగా ఉన్న నిరుద్యోగులు రానున్న ఎన్నికల్లో జగన్‌కు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఉర్దూ ఉపాధ్యాయుల భర్తీకి నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

### జాతీయ రహదారి భూసేకరణ

# పరిహార చెల్లింపులు చేయండి



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ శ్రీనివాసులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జాతీయ రహదారులు 340సి, 340బి, 167కెలకు సంబంధించి భూసేకరణ జరిగి అవార్డు విచారణ పూర్తయిన వాటికి పరిహార చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన చాంబర్‌లో జాతీయ రహదారుల భూసేకరణ, పరిహార చెల్లింపు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి 340సి కర్నూలు నుంచి దోర్నాల వరకు, జూపాడుబంగ్లా, పాములపాడు, నందికొట్కూరు, ఆత్మకూరు మండలాల మీదుగా వెళ్లే 220.6819 హెక్టార్ల భూసేకరణ పూర్తయి సంబంధిత రైతులకు పరిహారం చెల్లించామని పెండింగ్‌లో ఉన్న పరిహార చెల్లింపుకు సంబంధించి విచారణ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి 167కె నంద్యాల నుంచి జమ్మలమడుగు వరకు నంద్యాల, గోస్పాడు, దొర్నిపాడు, కోవెలకుంట్ల, ఉయ్యాలవాడ, సంజామల మండలాల మీదుగా వెళ్లే రహదారికి సంబంధించి 187.9493 హెక్టార్ల భూములకు అవార్డు విచారణ పూర్తయిందని ఇంకా రావాల్సిన నివేదికలు త్వరితగతిగా తెప్పించుకుని అవార్డులు పాస్ చేయాలని నేషనల్ హైవే కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. అలాగే కల్వకుర్తి నుంచి నంద్యాల వరకు కొత్తపల్లె, ఆత్మకూరు, వెలుగోడు, బండి ఆత్మకూరు, నంద్యాల మండలాల మీదుగా వెళ్లే 251.03హెక్టార్ల భూసేకరణ పూర్తయి పెండింగ్‌లో ఉన్న పరిహారానికి సంబంధించి విచారణ త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. జాతీయ రహదారి 340బి సోమయాజులపల్లె నుంచి డోన్ వరకు బేతంచెర్ల, డోన్ మండలాల మీదుగా వెళ్లే 54.08 హెక్టార్ల భూసేకరణ పూర్తయి పెండింగ్‌లో ఉన్న పరిహారానికి సంబంధించి విచారణ త్వరితగతిన పూర్తి చేయాలని కార్యనిర్వహణాధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఈసమావేశంలో నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి, ఏపీఆర్‌డీసీ కార్యనిర్వహణాధికారి శంకర్‌రెడ్డి, ఆర్అండ్‌బి ఎస్ఈ శ్రీధర్‌రెడ్డి, ప్రాజెక్టు ఇంప్లిమెంటేషన్ యూనిట్ అధికారి సుబోధ్, నేషనల్ హైవే కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య
గురువారం 15 ఫిబ్రవరి 2024

## కరాటే క్రీడాకారులను అభినందించిన టీజీ వెంకటేష్



విద్యార్థులను అభినందిస్తున్న టీజీ వెంకటేష్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పతకాలు సాధించిన జిల్లా క్రీడాకారులను మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అభినందించారు. ఈ నెల 9వతేదీ నుంచి 11వతేదీ వరకు విశాఖపట్నం స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో జాతీయ స్థాయి కరాటే పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లా క్రీడాకారులు వినయ్, రషిమహేందర్, ఆయుఫ్, ప్రశాంత్, బాలాజీ, సాయిఅరవింద్, తేఏంద్ర, జయరాంతేజ, కేదార్‌నాథ్, క్రాంతి పతకాలు సాధించినట్లు మాస్టర్ టి.శ్రీనివాసులు తెలిపారు. ఈ మేరకు బుధవారం టీజీ వెంకటేష్ తన స్వగృహం నందు పతకాలు సాధించిన క్రీడాకారులను అభినందించారు. క్రీడాకారులు ఇంతటి ఆగకుండా రోజూ సాధన చేసి అంతర్జాతీయ స్థాయిలో కూడా పతకాలు సాధించాలన్నారు.

## కర్నూలు జిల్లాలో రెండు ఔట్‌పోస్టులు ఏర్పాటు




ఓర్వకల్లు ఎయిర్‌పోర్టు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లాలోని ఓర్వకల్లు ఎయిర్‌పోర్టు వద్ద, మంత్రాలయం దేవస్థానం దగ్గర ఔట్‌పోస్టుల ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. కర్నూలు జిల్లా ఓర్వకల్లు ఎయిర్‌పోర్టు వద్ద ప్రముఖుల భద్రత, ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఏపీ ప్రభుత్వం పోలీసు ఔట్‌పోస్టు ఏర్పాటుకు అనుమతి ఇచ్చింది. అదే విధంగా కర్నూలు జిల్లా మంత్రాలయం దేవస్థానంకు వచ్చే భక్తులు, పర్యాటకుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏపీ ప్రభుత్వం టూరిస్టు పోలీసు ఔట్‌పోస్టు ఏర్పాటుకు అనుమతి ఇచ్చింది. పోలీసు ఔట్‌పోస్టులలో భద్రత, రక్షణ పరంగా ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారిని, స్టేషన్ హౌస్ ఆఫీసర్గా తగినంత పోలీసు సిబ్బందితో 24గంటలపాటు అందుబాటులో ఉంటారని కర్నూలు రేంజ్ డీఐజీ సి.హెచ్. విజయరావు బుధవారం తెలిపారు.

## దేశానికి ఎనలేని సేవలుచేసిన దామోదరం సంజీవయ్య



దామోదరం సంజీవయ్య జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్, తదితరులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య దేశానికి ఎనలేని సేవలు చేశారని నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు కొనియాడారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఉమ్మడి రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 103వ జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు జ్యోతి వెలిగించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళరె డ్డి, జిల్లా రెవెన్యూ అధికారి పద్మజ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చింతామణి, దళిత సంఘాల నాయకులు దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య కర్నూలు జిల్లా కల్లూరు మండలంలోని పెద్దపాడు గ్రామంలో 1921 ఫిబ్రవరి 14వ తేదీన ఒక దళిత కుటుం బంలో జన్మించి అంచెలంచెలుగా ఎదిగి ఉన్నత పదవులు అలంకరించి దేశానికి ఎనలేని సేవ అందించారన్నారు. నిజాయితీగా ప్రజలకు సేవలందించడంతో పాటు అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి అందరి మన్ననలను పొందారన్నారు. సమాజానికి, వెనుకబడిన వర్గాలకు ఎంతో సేవ చేశారని, ప్రతి ఒక్కరు ఆయన బాటలో నడవాలన్నారు. అంతకు ముందు దళిత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కొమ్ముపాలెం శ్రీనివాస్ దామోదరం సంజీవయ్య జీవితచరిత్ర, దేశానికి అందించిన సేవలను తెలియజేశారు. దళిత నాయకులు జాన్సన్, మహేశ్వరీ, గుర్రపు లక్ష్మీ తదితరులు సేవలను కొనియాడుతూ అంబేద్కర్ విగ్రహస్థాపనకు స్థలాన్ని కేటాయించాల్సిందిగా కలెక్టర్‌ను కోరారు. జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సలోమి, దిలీప్‌రాజు, శ్రీనివాసులు, జీవన్‌రాజు, రామచంద్ర, బాలనాగన్న, లక్ష్మణ్,పాల్గొన్నారు.

## రూ.110కోట్ల వ్యయంతో కంప్రెస్ట్ బయోగ్యాస్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు



వర్చువల్ విధానంలో ప్రారంభిస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** కల్లూరు మండలంలోని ఉలిందకొండ గ్రామంలో రూ.110కోట్ల వ్యయంతో కంప్రెస్ట్ బయోగ్యాస్ ఉత్పత్తి ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నారని, ఇటువంటి పరిశ్రమల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎంతోమందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని జిల్లా కలెక్టర్ జి.సృజన పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర సచివాయం నుంచి పలు జిల్లాలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడంతోపాటు కర్నూలు జిల్లాలోని ఉలిందకొండ గ్రామంలో రిలయన్‌సూ బయో ఎనర్జీ సంస్థ ఏర్పాటు చేయనున్న కంప్రెస్డ్ బయోగ్యాస్ ఉత్పత్తి ప్లాంట్‌కు వర్చువల్ విధానం ద్వారా పరిశ్రమలు, పెట్టుబడులు, వాణిజ్యం, మౌలిక సదుపాయాల మంత్రి గుడివాడ అమర్నాథ్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జి.సృజన మాట్లాడుతూ గ్లోబల్ సమ్మిగ్ ఇన్వెస్ట్‌మెంట్ అగ్రిమెంట్ ప్రకారంలో భాగంగా కర్నూలు జిల్లాలోని కల్లూరు మండలం ఉలిందకొండ గ్రామంలో సుమారు రూ.110కోట్ల పెట్టుబడితో 20ఎకరాల విస్తీర్ణంలో రిలయన్స్ బయో ఎనర్జీ సంస్థ ద్వారా కంప్రెస్ట్ బయో గ్యాస్ ఉత్పత్తి ప్లాంట్ పరిశ్రమ స్థాపనకు మంత్రి వర్చువల్ విధానం ద్వారా భూమి పూజ చేశారన్నారు. ఈ పరిశ్రమ ఏర్పాటు ద్వారా ఎంతోమందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సోమశేఖర్‌రెడ్డి, పరిశ్రమల శాఖ జీఎం మారుతిప్రసాద్, పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టర్ రమణారెడ్డి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ విజయకుమార్‌రెడ్డి, ఎస్సీ, ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజమహేంద్రనాథ్ పాల్గొన్నారు.

## అక్షర రూపిణీ..చైతన్యదాయినీ సరస్వతీదేవి

- వీణా పుస్తకధారిణికి భక్తకోటి నీరాజనం
- ఆలయాల్లో చిన్నారుల అక్షరభ్యాసం
- అమ్మవారికి ప్రత్యేక పూజలు



శ్రీసరస్వతీదేవి అలంకరణలో
శ్రీకాశీవిశాలాక్షి అమ్మవారు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఆమె అక్షరం..ఆమెఅక్షయం...ఆమె గీర్వాణి..ఆమె సకల శాస్త్రాలకు రారాణి ఆమె జ్ఞానం.. సర్వ విద్యలకు మూలం వాల్మీకి నోట ఆది కావ్యాన్ని పలికించిన తల్లి సరస్వతీ మాత. మాత అనుగ్రహంతో అనంతమైన జ్ఞానాన్ని వరప్రసాదంగా అందుకున్నారు వ్యాస భగవానుడు. ఆ తల్లి సరస్వతి మనలోని విజ్ఞానానికి మాతృమూర్తి ఆమె ఆవిర్భవించిన రోజు వసంత పంచమి. బుధవారం వసంత పంచమి..శ్రీ పంచమి సరస్వతీ దేవి జయంతిని పట్టణంలోని అమ్మవారి ఆలయాల్లో వైభవంగా నిర్వహించారు. అజ్ఞానం అనే మంచుతో గడ్డకట్టిన మనిషి హృదయాన్ని చదువు అనే వేడితో కరిగించి జ్ఞానం అనే వెలుగును ప్రసరింపచేయడమే వసంత పంచమి అంతరార్థం అని చెబుతారు. మాఘమాసంలో వచ్చే శుక్లపక్ష పంచమిని వసంత పంచమిగా చేసుకుంటాం. ఈరోజునే శ్రీపంచమి, మదన పంచమి, సరస్వతీ జయంతి అనే పేర్లు కూడా వాడుకలో ఉన్నాయని శాస్త్రాలు పేర్కొంటున్నాయి. వాక్కు, బుద్ధి, వివేకం, కళలు, విజ్ఞానానికి అధిష్టాన దైవం సరస్వతీమాత. అజ్ఞాన తిమిరాలను సంహరించే దేదీప్య అవతారంగా సరస్వతీ మాతను పేర్కొంటారు. ఇందులో పట్టణంలోని శ్రీబ్రహ్మానందీశ్వరస్వామి ఆలయంలో వెలసిన శ్రీసరస్వతీమాతకు, సంజీవనగర్ కోదండ రామాలయంలో శ్రీకాశి విశాలాక్షి అమ్మవారు సరస్వతీ మాత అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. భగవత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో అమ్మవారికి వేద పండితులు అభిషేకం, కుంకుమార్చనలు చేశారు. ఈసందర్భంగా చిన్నారులకు వేద పండితులు అక్షరభ్యాసం చేయించారు. తల్లిదండ్రులు తమ చిన్నారులకు బలపం, పలకలు కొత్తవి తీసుకుని వచ్చి ఆలయాల్లో అమ్మవారికి పండ్లు, కాయకర్పూరం సమర్పించుకుని తమ చిన్నారులకు చదువుతో పాటు జ్ఞానాన్ని అందించాలని ఆ తల్లిని వేడుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## పోలీసులు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా ఎస్పీ



ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ,పోలీసులు



కార్యక్రమానికి హాజరైన సిబ్బంది

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకే శవరెడ్డి మనువడు వివాహానికి గురువారం కర్నూలుకు వస్తు న్న సందర్భంగా జిల్లా పోలీసు యంత్రాంగం పకడ్బందీ ఏర్పా ట్లు చేపట్టిందని జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ అన్నారు. బుధవారం ఏపీఎస్పీ-2 బెటాలియన్‌లో ముఖ్యమంత్రి పర్యటన బందోబస్తుకు వచ్చిన పోలీసు అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. దిశా,నిర్దేశం చేసి అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేశారు. సీఎం కాన్వాయ్ రిహార్సల్స్ పరిశీలించారు. ప్రవేశ, నిష్క్రమణల దగ్గర యాక్సెస్ కంట్రోల్ పకడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు. పార్కింగ్ ప్రదేశాలు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ఇతర భద్రత ఏర్పాట్ల గురించి ఆరా తీశారు. మున్సిపల్ కమిషనర్ భార్గవతేజ, సీఎం సెక్యూరటీ అధికారి రాజారెడ్డి, అడిషనల్ ఎస్పీ అడిసన ల్ నాగరాజు, ఏఆర్ అడిషన్ ఎస్పీ నాగరాజు, డీఎస్పీలు, సీఐలు ఉన్నారు.

## పట్టుదల, కృషి ఉంటే దేనినైనా సాధించవచ్చు..

- నిరూపించిన చాగలమర్రి ఉపసర్పంచ్ సోహెల్
- స్వయంగా తేనె ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** పట్టుదల,కృషి ఉంటే దేనినైనా సాధించవచ్చని చాగలమర్రి మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ షేక్ మహ మ్మద్ సోహెల్ నిరూపించారు. ఆయనరాజకీయాల్లో రాణించడమే కాకస్వయం ఉపాధి కింద చాగలమర్రిలో తేనె ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేసిఎందరో నిరుద్యోగ యువకులకు ఆదర్శంగా నిలిచారు. చాలామంది చదువుకున్న నిరుద్యోగ యువకులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి వేచి చూస్తుంటారు. కానీ సోహెల్ దానికి భిన్నంగా బయోటెక్నాలజీ చదివి స్వయంగా జీవించాలన్న గొప్ప ఉద్దేశంతో తమ సొంత పొలంలోనే తేనె ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఏపీ కల్చర్ కింద హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ టెక్నాలజీ సెంటర్లో శిక్షణ పొంది ఆరు నెలల క్రితం ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేశానన్నారు. ద్వారానే ఏపీ కల్చర్ ద్వారానే తేనెటీగలు తెచ్చి ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. తేనెటీగలు పెంచుటకు 10బి.హైవ్‌పెట్టలనుఏర్పాటు చేశామన్నారు. ప్రొద్దుతిరుగుడు పంట పొలంలో తేనె ఉత్పత్తి కేంద్రాన్ని స్థాపించినట్లు ఆయన తెలిపారు. ఈ పంటలో తేనెటీగలు తిరుగుతూ ప్రొద్దుతిరుగుడు పూల నుండి మకరందాన్ని పుప్పడిని తీసుకొని తిరిగి ఆ బాక్సులలోకి వచ్చి చేరుతాయన్నారు. ఆర్గానిక్ పద్ధతి ద్వారా తేనెను ఉత్పత్తి చేస్తున్నామని ఆయన తెలిపారు. ఎపిస్ మిల్లీ ఫెరా రకం తేనెను ఉత్పత్తి చేస్తున్నామన్నారు. ఈ తేనే ఎప్పటికీ చెడిపోదని, సీజన్‌ను బట్టి రంగు రుచి మారుతూ ఉంటాయన్నారు. సెంట్రీ ఫీజు ద్వారా తేనెను తీస్తామని మొత్తం పది పెట్టల ద్వారా 45 రోజులలో 20 నుండి 30 కేజీల తేనె దిగుబడి అవుతుందని ఆయన వివరించారు. ఈ తేనెధర మార్కెట్లో కిలో 550 రూపాయల వరకు కలదన్నారు. పంట పొలాల్లో సాధారణంగా చాలామంది నిప్పు పెట్టి తేనెను తీస్తుంటారన్నారు దీనివల్ల తేనెటీగలు చనిపోతాయని ఆయన తెలిపారు. అంతేగాక చాలామంది రైతులు పంటలపై అధికంగా రసాయనిక ఎరువులు పురుగుమందులు వాడుతూ ఉండటంతో కూడా తేనెటీగలు ప్రకృతిలో అంతరించిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఏపీ కల్చర్ విధానం ద్వారా తేనే ఉత్పత్తి చేయడం వల్ల తేనెటీగలకు ఎలాంటి హాని ఉండబోతున్నారు ఇంకా తేనెటీగల సంతానం ఉత్పత్తి అవుతుందని ఆయన చెప్పారు. నిరుద్యోగ యువకులు తేనెటీగల ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటుకు ఉత్సాహంచూపాలనిపిలుపునిచ్చారు. అలాంటి యువకులకు తమ వంతు సూచనలు ఇస్తామని హామీ ఇచ్చారు.



నిరూపించిన చాగలమర్రి ఉపసర్పంచ్ సోహెల్